
హైదరాబాద్‌కు చేరుకున్న...
## మిస్ వరల్డ్ చైర్‌పర్సన్



2

# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 3 మే 2025



2

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల
నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

సంపుటి: 15, సంచిక: 26, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


# అమరావతికి పట్టిన...
# గ్రహణం వీడింది

## చంద్రబాబును చూసి టెక్నాలజీ నేర్చుకున్నాను




అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటాను

వికసిత్ భారత్‌కు
ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి

ప్రాజెక్టులను పూర్తి చేయడంలో
బాబు శక్తి, సామర్థ్యాలు అద్భుతం

అమరావతి అంటే
ఒక నగరమే కాదు శక్తి స్వరూపం

భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే
కాదు, మన ఐక్యత కూడా

అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటాను

అమరావతి పునర్నిర్మాణ సభలో
మోడీ ప్రసంగం

అమరావతి మే 2(నిఘా న్యూస్) ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని నేను ఈ పుణ్య భూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ..మిగతా 2లో




## రెండు నెలల సరుకులు
# సిద్ధం చేసుకోండి
### పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలకు ఆదేశం

న్యూఢిల్లీ మే 2(నిఘా న్యూస్) పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొన్న వేళ యుద్ధం తప్పదన్న ఆందోళన ఇరు దేశాల్లోనూ ఉంది. పాక్ ఇప్పటికే యుద్ధ సన్నద్ధతకు దిగింది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం అని చౌధ్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడిరచారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు- ఉల్‌హక్ తెలిపారు.స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్- ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా ..మిగతా 2లో

## ప్రపంచ మెప్పు
# పొందిన మోడీ

అమరావతి పునర్నిర్మాణం చరిత్రలో లిఖించ దగినది

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది: చంద్రబాబు



అమరావతి మే 2(నిఘా న్యూస్) అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచి పోయాయి. మళ్లీ ప్రధాని మోదీ పున:ప్రారంభం చేస్తున్నారంటే, దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం ..మిగతా 2లో



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో
# కాంగ్రెస్ నేతల భేటీ
### బీసీ బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరుల కృతజ్ఞతలు

హైదరాబాద్ మే 2(నిఘా న్యూస్) కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట ..మిగతా 2లో



## నత్తనడకన ఉప్పల్
# ఫ్లై ఓవర్

భూసేకరణ ఆలస్యంతో పనుల్లో జాప్యం

పాతబస్తీ అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు

అధికారులను మందలించిన
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




## సోనియా, రాహుల్‌కు
# ఢిల్లీ కోర్టు నోటీసులు
### నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ

న్యూఢిల్లీ మే 2 (నిఘా న్యూస్) నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల ..మిగతా 2లో

## బీజేపీతో రాష్ట్రానికి
# ఒరిగిందేమీ లేదు
### హరీష్ రావు సమక్షంలో పలువురు బీజేపీ కార్యకర్తల చేరిక


సంగారెడ్డి మే 2(నిఘా న్యూస్) పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్షం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం అవుతుందని ..మిగతా 2లో



# రోజులు గడుస్తున్నా వ్యూహం ఏది?
### ఉగ్రదాడులను ఎదుర్కోవడంలో కేంద్రానికి అండగా ఉంటాము

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో
ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ మే 2 (నిఘా న్యూస్) పహల్గాం దాడి జరిగి చాలా రోజులు గడుస్తున్నా, తదనంతర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మోదీ ప్రభుత్వం వద్ద సరైన, నిర్దిష్టమైన వ్యూహం ఏమీ కనిపించడం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా, విపక్షాలు మొత్తం తోడుగా ఉంటాయని మరోసారి గుర్తుచేశారు. శుక్రవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ ..మిగతా 2లో



## వేసవి శిబిరాలను పరిశీలించిన స్పోర్ట్స్ డైరెక్టర్ రెహానా



**ఖైరతాబాద్, మే 2(నిఘా న్యూస్):** వేసవి కాలాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ జోన్ పరిధిలోని హిందీ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, విజయనగర్ కాలనీ స్విమ్మింగ్ పూల్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ లను జిహెచ్ఎంసి స్పోర్ట్స్ విభాగం అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రెహానా బేగం, అధికారులు సిబ్బంది సమ్మర్ కోచింగ్ క్యాంపులను సందర్శించి శిక్షణా శిబిరాల్లో జరుగుతున్న శిక్షణా కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల స్థితిగతులు, శుభ్రత, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై సమీక్ష జరిపారు. కోచ్‌లు, సిబ్బంది, పిల్లలతో రెహానా బేగం ప్రత్యక్షంగా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. స్విమ్మింగ్ పూల్ లో తగినట్లుగా పూల్ వాటర్‌కు క్లోరినేషన్ చేయడం, ప్రాంగణంలోని శుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండడం, పిల్లలకు సురక్షితమైన, ఉత్తేజక వాతావరణం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సిబ్బందికి ఆమె సూచనలు చేశారు. అలాగే అవసరమైన క్రీడా పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నేటితో ముగియ నున్న ఎల్ఆర్ఎస్ స్కీమ్



**బాలాపూర్, మే2 (నిఘా న్యూస్):** ప్రభుత్వం మరోసారి పొడిగించిన ఎల్ఆర్ఎస్ స్కీమ్ రాయితీ అవకాశం నేటితో ముగియనుందని ఈ అవకాశాన్ని ప్లాట్ల యజమానులు 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 30 వరకు ఉన్న ఆస్తి పన్ను ఎర్లీ బర్డ్ స్కీంను మే 7 వరకు పొడిగించిందని, గడువులోగా చెల్లించి ఐదు శాతం రాయితిని పొందవచ్చనీ సూచించారు.

## నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కమీషనర్




**బాలాపూర్, మే 2 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే 4న జరుగనున్న నీట్ పరీక్షా కేంద్రాలు బాలాపూర్ లోని జెడ్పీహెచ్ఎస్, నాదర్ గుల్ జెడ్పీహెచ్ఎస్ లను బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి పరిశీలించారు. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, అవసరమైన చోట ఎయిర్ కూలర్ల ఏర్పాటు, పారిశుద్ధ్య పనులు చేయించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్వర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, జవాన్లు పాల్గొన్నారు.

## కేంద్ర కులగణన తెలంగాణ ప్రభుత్వ విజయం

### రాహుల్, రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం



**ఇల్లందు, మే 2 (నిఘా న్యూస్):** కేంద్ర క్యాబినెట్ జన గణన తోపాటు కుల గణన కూడా చెయ్యాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ విజయం. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ విజయంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య, ఆదేశాల మేరకు విజయోత్సవ సంబరాలు ఇల్లందు పట్టణ జగదాంబ సెంటర్ లో లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాసనసభ్యులు కోరం కనకయ్య చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ వార్డ్ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, చిల్ల శ్రీనివాస్, ఎస్ కే సైదామియా పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల సాధికారత మనందరి భాధ్యత

**రైల్వేకోడూరు, మే 2 (నిఘా న్యూస్):** రైల్వేకోడూరు మండలంలో బొజ్జువారిపల్లి సచివాలయం పరిధిలో శుక్రవారం ఐసిడిసి ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోరి వికాసం వేసవి సెలవులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి సి. గంగయ్య మాట్లాడుతూ కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.



## మే 12న.. సాగర్‌ను సందర్శించనున్న

# మిస్ వరల్డ్ పోటీదారులు

- 1500మంది పోలీసులతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు
- సాగర్ సందర్శన ఏర్పాట్లను పరిశీలించిన ఐజి సత్యనారాయణ

**నాగార్జునసాగర్, మే 2 (నిఘా న్యూస్):** ఈనెల 12వ తేదీన బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని నాగార్జున సాగర్ సందర్శనకు మిస్ వరల్డ్ పోటీదారులు వస్తున్న సందర్భంగా 1200నుండి 1500మంది పోలీసులతో పూర్తిస్థాయిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఐజి సత్యనారాయణ తెలిపారు. మిస్ వరల్డ్ పోటీదారులు సాగర్ సందర్శన సందర్భంగా గురువారం ఆయన నాగార్జునసాగర్ ను సందర్శించి టూరిజం వసతి గృహం అయినా విజయ విహార్, బుద్ధవనాన్ని సందర్శించి పరిశీలించారు. మిస్ వరల్డ్ పోటీదారులు విజయ విహార్, బుద్ధ వనంలో సందర్శించే ప్రదేశాలను పరిశీలించి తీసుకోవలసిన భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే నెల 10 నుండి 31వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో ఎంతో ప్రతిష్టాత్మకంగా మిస్ వరల్డ్ 2025 పోటీలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటుంది అన్నారు. దీని సంబంధించి సంబంధిత అన్ని శాఖల అధికారుల సహకారాన్ని తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు ఎంతో బాధ్యత ఉందన్నారు. స్వయంగా ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని ఏ విధంగా విజయవంతం చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. మిస్ వరల్డ్ పోటీ లలో భాగంగా మే 12న బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని బౌద్ధ సంప్రదాయాలకు నిలయమైన ఆసియా దేశాలకు సంబంధించి30 నుండి 40దేశాల సంబంధించి మిస్ వరల్డ్ పోటీ దారులు సాగర్ ని సందర్శించనున్నారు. మే 12న మిస్ వరల్డ్ పోటీదారుల సాగర్ సందర్శన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ బృందం ముందుగా విజయ విహార్ అతిథి గృహానికి చేరుకొని అక్కడ నుండి బుద్ధ వనం సందర్శించి బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేసిన తరువాత జాతకవనంలో పలు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సుమారు మూడున్నర గంటలు మిస్ వరల్డ్ పోటీదారులు సాగర్ పర్యటన పురస్కరించుకొని పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో పటిష్టమైన భద్రత తీసుకుంటుంది అన్నారు. ఈ బృందం హైదరాబాదు నుండి సాగర్ చేరుకొని తిరిగి హైదరాబాద్ చేరేవరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక పర్యవేక్షణలో ఎంతో



ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం గ్లోబల్ ఈవెంట్‌కు సంబంధించింది కాబట్టి ఎంతో బాధ్యతతో విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ఎటువంటి చిన్న అంతరాయం అసౌకర్యం కలగకుండా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీల విషయంలో కొంతమంది నిరసనలు వ్యక్తం చేస్తున్న దృష్ట్యా అటువంటి వారిని ముందుగానే గుర్తించి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మీసి వరల్డ్ పోటీదారుల సాగర్ పర్యటన విషయంలో ఎటువంటి అంతరాయం జరిగిన మిస్ వరల్డ్ పోటీదారులపై ఎంతో ప్రభావం చూపుతుందని అటువంటి అవకాశం కలగనీయకుండా పూర్తి స్థాయిలో భద్రత చర్యలు తీసుకుంటామన్నారు. అయినా కూడా ఎవరైనా నిరసనలకు దిగి అంతరాయం కలిగించాలని చూస్తే వారిపై కఠినపరమైన చర్యలు హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం మిస్ వరల్డ్ పోటీదారుల సాగర్ పర్యటన విజయవంతం అయ్యేలా అన్ని భద్రతా పరమైన చర్యలు తీసుకుంటామని మీడియా కూడా ఈ విషయంలో పూర్తిగా సహకరించాలని కోరారు. వీరితోపాటు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐలు సంపత్, వీరబాబు, వీరశేఖర్, సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పీర్జాదిగూడలో రహదారిపై నిర్మాణం





### హైడ్రాను ఆశ్రయించిన కాలనీ వాసులు

మేడిపల్లి మే 2 (నిఘా న్యూస్) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వేనెంబర్ 29, 30 సాయి నగర్ కాలనీ లో వరంగల్ హైవే నుండి కాలనీ లోనికి వచ్చే మున్సిపాలిటీ ముప్పై ఫీట్ల రోడ్డు గత 30 సంవత్సరాల నుండి ఉందని కాలనీవాసులు తెలిపారుఈ రోడ్డును చూపించి కాలనీలో పలు అపార్ట్మెంట్లు నిర్మించడం జరిగిందని ఈ రోడ్డును చూసి కాలనీలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేశారని ఈ రోడ్డుపై నిత్యం సుమారు వంద కుటుంబాలు ప్రయాణం కొనసాగిస్తారని ఈ రోడ్డులో మున్సిపల్ కార్పొరేషన్ వారు వేసిన డ్రైనేజీ పైపులైను, కరెంటు లైన్, వాటర్ లైన్ ఉందని అన్నారు. ఒకతను తమ ప్లాటని కబ్జా చేసి రోడ్డుకు అడ్డంగా బేస్మెంట్ నిర్మాణం చేస్తున్నాడని వెంటనే కాలనీవాసులు అందరూ కలిసి దానిని తొలగించాలని మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వకంగా, హైడ్రా కమిషనర్ కు ట్విట్టర్ వేదికగా ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి కబ్జా గురైన ప్రాంతానికి విచ్చేశారు. వారి వెంట మున్సిపల్ అధికారులు కూడా వచ్చారు. కాలనీవాసులు వారి వద్ద ఉన్న పత్రాలు హైడ్రా అధికారికి చూపించి రోడ్డు కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరారు. రోడ్డుకు అడ్డంగా నిర్మిస్తున్న బేస్మెంట్ ను తొలగించాలని వేడుకున్నారు. వారు సమస్య పరిష్కారం అయ్యే విధంగా చేస్తామని తెలిపారని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రవీణ్ రాథోడ్, జైపాల్ రెడ్డి, యుగంధర్ రావు, సోమయ్య, వెంకటేశ్వరరావు, సత్తిరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటా చారి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**లోకేశ్వరం, మే 2 (నిఘా న్యూస్):** కుబీర్ మండలం లోని రంజని గ్రామంలో మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముథోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, మాజీ జడ్పిటిసి శంకర్ చౌవాన్, మాజీ ఏఎంసీ చైర్మన్ కందూర్ సంతోష్, మాజీ సర్పంచులు విజయ్, రంగారావు, ఎంపీటీసీ హన్మడ్లు, నాయుకులు సాయినాథ్,అరుణ్, మాజీ, అనిల్, గంగాధర్, భూషణ్, అర్జున్, అమూల్, బాపూరావు, వసంత్ తదితరులు ఉన్నారు.



## ఎమర్జెన్సీ ఉద్యమకారులను మరచిన ప్రభుత్వాలు



### భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సమావేశం

**హైదరాబాద్, మే 2 (నిఘా న్యూస్):** ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటాలు చేసి అనేక బాధలు అనుభవించి జైల్లో వేయబడిన ఉద్యమకారుల సమావేశం భారత్ సురక్ష సమితి భాగ్యనగర్ ఆధ్వర్యంలో భారత సురక్ష సమితి భాగ్యనగర్ శాఖ సమావేశము అధ్యక్షులు టి. యమన్ సింగ్ అధ్యక్షతన, రాష్ట్ర అధ్యక్షులు సి. అశోక్ కుమార్ యాదవ్ పర్యవేక్షణలో ఆరె మైసమ్మ దేవాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ బాధిత కార్యకర్తల సూచనల మేరకు తదుపరి సి. అశోక్ కుమార్ యాదవ్ పలు తీర్మానాలను ఆమోదింప చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిని ఉద్యమకారులుగా గుర్తించాలని గత 13 సంవత్సరాలుగా విజ్ఞప్తులు చేస్తున్నామని అన్నారు. ఉద్యమ కారులకు పెన్షన్, వైద్య సదుపాయము, రవాణా సదుపాయము కల్పించాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. చాలామంది వయస్సు పైబడి అనారోగ్యంతో బాధపడుతున్నారని, కొందరు చనిపోయారని, అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇది చాలా బాధాకరమని అన్నారు. రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాత్రం వారి జీతాలను వాళ్ల ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోవడానికి ఏ చట్టాలు అడ్డం రావని అన్నారు. ఒక వ్యక్తి ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్సీ గా, ఇలా ఎన్ని పదవులకు ఎన్నికైతే అన్ని పెన్షన్లు తీసుకోవడం ఏ చట్ట ప్రకారం న్యాయమో ప్రభుత్వాలు తెలియజేయాలన్నారు.ఎమ్మెల్యే, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా, ప్రజలకు సేవ చేయడానికి ఎన్నుకోబడిను వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పుడు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చేతనే ఎన్నుకోబడిన సర్పంచులు, ఎంపీటీసీలు, చైర్మన్లు, కౌన్సిలర్లు మొదలైన వారికి పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదో ప్రభుత్వాలు చెప్పాలని భారత్ సురక్షా సమితి తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పొలిటికల్ సఫరర్, ఫ్రీడమ్ ఫైటర్, అనే పేర్లతో చాలామందికి ప్రభుత్వాలు రాయితీలు కల్పించినప్పుడు, ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ఎన్నో త్యాగాలు చేసిన వ్యక్తులను స్వాతంత్ర సమరయోధులుగా / ప్రజాస్వామ్య పరిరక్షకులుగా ఎందుకు గుర్తించడం లేదో ప్రభుత్వాలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒక వ్యక్తి, ప్రజాప్రతినిధిగా ఎన్నిసార్లు ఎన్నికైనప్పటికీ ఒక్క పెన్షన్ మాత్రమే ఇచ్చే విధంగా చట్టాలను మార్చుకోవాలనిడిమాండ్ చేశారు. 1975-77 సంవత్సరాల మధ్య కాలంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి త్యాగాలు చేసిన వ్యక్తులకు ప్రభుత్వాలు రాయితులు కల్పించే వరకు భారత్ సురక్ష సమితి పోరాటం ఆపదని హెచ్చరించారు.

## నలంద డిగ్రీ కళాశాలకు తాళాలు

- విద్యార్థులతో పరీక్షలు రాయించిన ఎమ్మార్వో విజయలక్ష్మి
- నలంద కళాశాలపై కేసు నమోదు చేయాలని ఆర్డీవో ఆదేశం



**తూప్రాన్, మే 2(నిఘా న్యూస్):** తూప్రాన్ పట్టణములోని నలందా డీగ్రీ కాలేజీ నందు డిగ్రీ విద్యార్దులకు బీఎస్సీ, కామర్స్ పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు నిర్వహించవలసి వున్నది. కానీ కళాశాల యాజమాన్యం, సిబ్బంది కళాశాలకు నిర్దేశించిన సమయానికి రాకుండా ఉద్దేశ పూర్వకముగా కళాశాలకు తాళాలు వేశారు. తక్షణమే విషయం తెలుసుకున్న తహసిల్దర్ తూప్రాన్ నలంద కళాశాలకు చేరుకొని యాజమాన్యంతో మాట్లాడాలని ప్రయత్నించిన వారు స్పందించకుండ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించినారు. ఎమ్మార్వో విజయలక్ష్మిపై అధికారులకు ఈ విషయంపై తెలియజేయడంతో మండల అదికారి తూప్రాన్ ఆదేశాల మేరకు తహసిల్దర్ తూప్రాన్ ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ ఎక్సామ్ ఆడిట్ అధికారితో సంప్రదించి విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు పరీక్ష పత్రాలను ఎక్సామ్ రూట్ ఆఫీసర్ సమక్షమున యూనివర్సిటీ లాగిన్ లో నుండి ప్రశ్నాపత్రాలను డౌన్లోడ్ చేసి ప్రింట్ తీసి 11:45 సమయంలో పరీక్షను ప్రారంబించడం జరిగినది. జరిగిన ఈ సంఘటనపై తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తక్షణమే నిర్లక్ష్యం వహించిన నలంద కాలేజీ యాజమాన్యం, సిబ్బందిపై రాతపూర్వకంగా రాసి ఇచ్చి చట్టరీత్యా కేసును నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశం

### చిట్వేలు మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు



**చిట్వేలి, మే 2 (నిఘా న్యూస్):** బాలల నిర్బంధ ఉచిత విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలలలో ఉచిత ప్రవేశాలకు గడువును మే నెల 2వ తేదీ నుండి 19వ తేదీ వరకు పెంచినట్లు చిట్వేలు మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు మే నెల రెండవ తేదీ నుండి 19వ తేదీ వరకు ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆధార్, ఓటు కార్డు అప్‌లోడ్ చేయాలన్నారు.

## ఉచిత టెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం


### ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్



**భైంసాద, మే 2 (నిఘా న్యూస్):** భైంసా పట్టణంలో స్థానిక దారబ్జి ఫ్యాక్టరీ నందు మోహన్ రావ్ పటేల్ ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థుల సమక్షం లో ఉచిత టెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ ముధోల్ నియోజక వర్గ విద్యార్థిని విద్యార్థులు టెట్ కోచింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని.అధ్యాపకుల సూచనలు సలహాలు తీసుకుంటూ రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల పేరు ట్రస్ట్ పేరు నిలపెట్టాలని కోరారు. ఉచిత టెట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు విద్యార్థులు ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ ను ఘనంగా సన్మానించారు.

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ

### ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ.విఠల్ రెడ్డి



**ముధోల్, మే 2 (నిఘా న్యూస్):** భైంసా మండలంలోని దేగాం గ్రామం లో మాజీ శాసనసభ్యులు నివాసంలో: కుబీర్ మండలంలోని పార్టీ బి గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సుమారు లక్ష 60 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబం కు ఆపద సమయంలో అండగా నిలిచి నందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కి, ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుబిర్ మండల మాజీ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, కుబీర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్,కుబీర్ మండల సర్పంచులు విజయ్, మైపాల్ రెడ్డి, దత్తురాం పటిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిలింద్, అరుణ్, సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శ్రీవాణి



**రామంతాపూర్, మే 2 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లోని శ్రీనివాసపురం, వివేక్ నగర్, కామాక్షి పురం, మీదుగా వెళ్లే ఓపెన్ డ్రైన్ కనెక్టివిటీ పనులు కోటి 30 లక్షలతో జరుగుతున్న పనులను శుక్రవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. యుద్ధ ప్రాతిపదికపై కొనసాగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఏ.ఈ. శ్వేత, డి. ఈ నాగమణి, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, అధికారులకు పనులపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పనులు త్వరితగతిన నాణ్యతగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బండారు వెంకట్రావు , ఉలుగొండ నారాయణదాసు, తమ్మలి రవి, పలుగుల అంజయ్య పటేల్, కల్మ కళ్ళ లింగం, పడిగం నాగేష్, దర్శనాల సుధాకర్, సాయినాథ్, కొమ్ము శివ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోసం ఉచిత కోచింగ్




**నాగార్జునసాగర్, మే 2 (నిఘా న్యూస్):** పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థి విద్యార్థులకు నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు (పాలీసెట్-2025) ఎంట్రన్స్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉచిత కోచింగ్ కోసం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మే 13మంగళవారం పాలీసెట్ -2025 జరుగుతుందని నాగార్జునసాగర్ ప్రభు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఐలయ్య తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ సెల్ 9052571315లో మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని కోరారు.

## జూలపల్లిలో బీరప్ప కళ్యాణం



**కరీంనగర్, మే 2 (నిఘా న్యూస్):** జూలపెల్లి గ్రామములో బీరప్పస్వామి దేవాలయాన్ని నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ కొమ్ము గోపాల్ కురుమ ఆధ్వర్యంలో జరుగుచున్న బీరప్పస్వామి కల్యాణోత్సవాలకు హాజరైన జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొన్ని కొన్ని గ్రామాలలో బీరప్ప స్వామి కళ్యాణోత్సవాలు ప్రతి మూడు లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎండా కాలంలో బీరప్ప కళ్యాణోత్సవాలు కురుమ కులస్తులు జరుపు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ కొమ్ము గోపాల్ కురుమ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా సలహాదారులు చెట్కూరి రాములు కురుమ, కురుమ పంచాయితీ కమిటి జిల్లా అధ్యక్షులు కోరె గట్టయ్య కురుమ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రమ శక్తి అవార్డు అందుకున్న అబ్దుల్ రవూఫ్

**మహేశ్వరం మే 2(నిఘా న్యూస్):** మే డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికీ శ్రమ శక్తి అవార్డు లను ప్రధానం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటికి చెందిన సయ్యద్ అబ్దుల్ రౌఫ్, అల్ ఇండియా ప్రోఫైషనల్ కాంగ్రెస్ గిగ్ అండ్ ప్లాటఫార్మ్ ప్రోఫైషనల్ అధ్యక్షుడికి శ్రమ శక్తిఅవార్డును రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# భగాయత్‌లో పారిశుద్ధ్యానికి పెద్దపీట



### కార్మికుల నియామకానికి రంగం సిద్ధం : కార్పొరేటర్

**ఉప్పల్, మే 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టుగా ఉప్పల్ వార్డు ఆఫీస్ లో జిహెచ్ ఎం సి అధికారులు, ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ రెసిడెన్షల్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో కార్పొరేటర్ మందుముల రజితా రెడ్డి పేర్కొన్నారు. సిబ్బంది నియామకం, డస్ట్ బిన్‌ల ఏర్పాటు వంటి అంశాలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది కూడా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉప్పల్ సర్కిల్‌లోన పారిశుద్ధ్య విభాగం, వీధి దీపాల నిర్వహణకు విద్యుత్ శాఖ అధికారులతో కార్పొరేటర్ సమావేశాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య సిబ్బంది నియామక ప్రక్రియ తుది దశలో ఉందని ఈ సందర్భంగా రజితా రెడ్డి పేర్కొన్నారు. మొదటి విడతలోనే భగాయత్‌లో పారిశుద్ధ్యం కోసం 25మంది సిబ్బందిని నియమించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. అతి త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. రెండో విడతలో ఇంకా కావాల్సిన పారిశుద్ధ్య కార్మికుల నియామకం జరుగుతుందన్నారు. భగాయత్‌లోని వీధుల్లో చెత్త వేయకుండా కూడా ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ చెప్పారు. భగాయత్‌లోని అన్ని వీధుల్లో చెత్త డబ్బాలను ఏర్పాటు చేయనున్నట్టుగా తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కూడా సిద్ధం చేశామన్నారు. వీధి దీపాల నిర్వహణపై కూడా ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా రజిత రెడ్డి చెప్పారు. ఇప్పటికే భగాయత్ లో వీధి దీపాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ ఓ రంజిత్ ,జి హెచ్ ఎంసీ ఎలక్ట్రికల్ డి.ఈ. రవీందర్, ఏ. ఈ. టి ఆర్ ప్రసాద్ ,ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయత్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రావు, సుధాకర్ రెడ్డి వంశీ దర్ రెడ్డి ఈగ సంతోష్,లింగంపల్లి రామకృష్ణ,చిరంజీవి రెడ్డి మహేష్,నరేంద్ర చౌదరి మనోహర్ రెడ్డి అంజి రెడ్డి శివ ప్రసాద్ శుభన్ రెడ్డి సామ్ జంగయ్య పాల్గొన్నారు.

# కేంద్ర కులగణన నిర్ణయం శుభ పరిణామం

### తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి

**భైంసా?, మే 2 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కుల గణన కూడ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం శుభ పరిణామం అని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పో శెట్టి కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గురువారం భైంసాలోని తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కొనసాగుతున్న, బీసీల పోరాటానికి ఇది ఒక చారిత్రాత్మక విజయమని అన్నారు. త్వరలోచేపట్టనున్న, కులగణన చట్ట బద్దంగా, శాస్త్రీయంగా, పారదర్శనీయంగా, సంపూరంగ, పటిష్ఠంగా, ఎలాంటి రీ సర్వేలకు అవకాసం ఇవ్వకుండ ఉండాలనీ అయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యమైన కుల గణన పై నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, భారత ప్రధాని నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అదె విదంగా రానున్న స్తానిక ఎన్నికలల్లో బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని, రానున్న రోజుల్లో బీసీలకు చట్ట సభలో 50. శాతం రిజర్వేషన్ల అమలు జరిపి బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, అన్ని రంగాల్లో బీసీలకు సామజిక న్యాయ



కోణంలో అన్యాయం జరగకుండా భవిష్యత్తులో ఎలాంటి అనుమానాలకు, అవకాశం లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈయన వెంట బీసీ నాయకులు, లక్ష్మణ్, గంగాధర, సాయన్న, సినన్న, రాజన్న బోజన్న తది తరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పట్ల కఠినంగా వ్యవహరించాలి

### ఉగ్ర దాడికి నిరసనగా ఆల్విన్ కాలనీ ముస్లింల ర్యాలీ

**కూకట్‌పల్లి, మే 2 (నిఘా న్యూస్):** కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నమాజ్ అనంతరం, ఎల్లమ్మ బండ చౌరస్తా లోని మిసైల్ మెన్ ఏ పి జే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని పాకిస్తాన్ మర్దబాద్, డౌన్ డౌన్. హిందూస్తాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మతంపై ద్వేషం నింపుకొని దాడులు చేయడం దారుణం అన్నారు. పాకిస్తాన్ చేయించినట్టి హేయమైన చర్యకు పాకిస్తాన్‌కి తగిన బుద్ధి చెప్పాలని దానికి ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని తెలిపారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని




ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ముస్లిం యువకులు, మత పెద్దలు భారీగా పాల్గొన్నారు.

## పరమత సహనం భారత్ సొంతం

### ఉగ్ర దాడిని ఖండించిన పెదపూడి క్రీస్తు సంఘం

**పెదపూడి, 2 మే (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి గ్రామంలో క్రీస్తు సంఘం వారు నిర్వహిస్తున్న సువార్త సభలలో ఆఖరి రోజు జరిగిన సభలో పహల్గాం తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. చనిపోయిన భారతీయులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. తీవ్రవాదం నశించాలి, భారత్ వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సువార్తికులు ఎం. సూర్యారావు మాట్లాడుతూ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. జమ్ము కాశ్మీర్లో ఇలాంటి తీవ్రవాద చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. భారత్ అన్ని మతాలకు నిలయమని పరమత సహనం భారత్ సొంతమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పౌరులకు తగిన భద్రత కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చనిపోయిన వారి కుటుంబాల కోసం పలువురు పాస్టర్లు



ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్య క్రమంలో పి.ఎస్. ఆర్ జైపాల్, పత్తి రాజు, ఎన్. సాంసన్ రాజు, ఎస్. ప్రభాకర్, పెదపూడి మండలం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్. జాన్ డేవిస్ తో పాటు కార్యవర్గం పాల్గొన్నారు. బిక్కవోలు మండలం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ ఎం.ఎస్. సమర్పణ కార్యవర్గం పాల్గొన్నారు. అనేకమంది పాస్టర్లు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. వేల సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని బాధిత కుటుంబాలకు ఆదరణ కలగాలని ప్రార్థనలు చేశారు.

# కాటేపల్లి మృతులకు 25 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి

- బాధితులను ఆసుపత్రిలో పరామర్శించిన కురుమ సంఘం నేతలు
- ప్రీమియర్ లీగ్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో భారీ పేలుడు



**సికింద్రాబాద్, మే 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ లీగ్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో భారీ పేలుడు సంభవించి మరణించిన వారి ముగ్గురి కుటుంబాలకు ఒక్కొక్కరి కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ, సంఘం నాయకులు జన్ని రఘు కురుమ, గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, ఐలయ్య కురుమ, గణేష్ లు డిమాండ్ చేశారు. గురువారం యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బుగ్గ లింగ స్వామి పులిగిల్ల,బర్ల శ్రీకాంత్ కురుమ మిగతా వ్యక్తులకు కూడా పూర్తిస్థాయిలో చికిత్స నిమిత్తం ఎంత డబ్బులు ఖర్చైనా కంపెనీ యాజమాన్యం పూర్తిగా భరించాలని తదుపరి విశ్రాంతి సమయంలో వారికి అయ్యే ఖర్చులు కంపెనీ యజమాన్యం భరించాలని ప్రతి ఒక్కరికి 10 లక్షలు ఎక్సగ్రేషి యో చెల్లిచాలని యజమాన్యన్ని డిమాండ్ చేశారు. యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి కుటుంబసభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు . డాక్టర్ షరీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. కాటేపల్లిలోని ఎక్సప్లోజివ్ కంపనీ వద్ద పరిశీలించారు.కంపెనీ ఎండి. టి.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ సుమారు 25 కోట్ల రూపాయల నష్టం జరిగిందని తెలిపారు.చనిపోయిన వారికి కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం పరిహారం చెల్లిస్తామని తెలిపారు. గాయాలైన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని కురుమ సంఘం నేతలకు వివరించారు.

## సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు వరం



**అంబర్‌పేట, మే 2(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు వరమని అంబర్ పేట డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చేగూరి రఘుబాబు అన్నారు. పౌరసరఫరాల శాఖ అంబర్ పేట సర్కిల్లోని పటేల్ నగర్ లోని చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడగా సన్న బియ్యం పంపిణీ పై వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రఘుబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుం దన్నారు. ఈ క్రమంలోనే పేదలకు సన్న బియ్యంతో కడుపు నింపాలనే రేవంత్ సర్కారు ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. మే ఒకటో తేదీ నుంచి నగరంలోని అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని, పేద మధ్య తరగతి ప్రజలు దీనిని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నజీర్ ఖాన్, సాజిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల సంక్షేమ అధికారుల నియామకం



**నారాయణపేట, మే 2 (నిఘా న్యూస్):** తెలంగాణపబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నూతనంగా నియమితులైన జిల్లాలోని షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ పరిధిలో గల ఎస్సి వసతి గృహల్లో ఖాళీగా ఉన్న ఆరు వసతిగృహా లకు ఆరు మంది వసతి సంక్షేమ అధికారుల నియామకం అయినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నియామకం అయిన సంక్షేమ వసతి గృహ అధికారులు జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ ని కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులపట్ల అంకిత భావముతో సేవా తత్పరత, నిజాయితీ నిబద్ధత కలిగి ఉండి పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని,జిల్లాలో మొత్తము-13 వసతి గృహాలకు గాను(6) వసతి గృహాలలో ఖాళీలు ఉండగా ప్రభుత్వం వాటిని భర్తీ చేసింది.

## హబ్సిగూడ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం




**హబ్సిగూడ, మే 2( నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 3 వ తేదీ శనివారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని 11 కెవి నాచారం ఫీడర్, 33/11 ఐఐసిటి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏఈ వి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ -1 హరిజన బస్తీ, పి అండ్ టీ కాలనీ, ఎస్ ఆర్ కాంప్లెక్స్, కాకతీయ నగర్ సీట్ నెంబర్ -2 హబ్సిగూడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే 11 కెవి రాఘవేంద్ర నగర్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి పదిన్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఆ సమయంలో జెఎస్ఎన్ కాలనీ, ఎస్ ఎస్ నగర్, రవీంద్ర నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వి. గణేష్ విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మేడిపల్లి, మే 2 (నిఘా న్యూస్):** వేసవి కార్యాచరణ ప్రణాళిక పనుల భాగంగా పి అండ్ టి కాలనీ ఎస్ ఎస్ నుండి వెలుపడే 11 కె.వి బుద్ధ నగర్ ఫీడర్ మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయము కలుగును. ప్రభావిత ప్రాంతాలు పి అండ్ టి కాలనీ, బుద్ధ నగర్, మల్లికార్జున నగర్, వరంగల్ హైవే లో విద్యుత్ నిలిపివేయబడుతుంది. 33/1 కె.వి పి అండ్ టి కాలనీ ఎస్-ఎస్ నుండి వెలువడే 11 కె.వి కెనరానగర్ ఫీడర్ సాయంత్రం 4 గంటల నుండి 4.30 వరకు ప్రభావిత ప్రాంతాలు పి అండ్ టి కాలనీ బుద్ధ నగర్ మొదలైన వాటిలో విద్యుత్ నిలిపివేయబడుతుంది. 33/11 కె.వి చెంగిచెర్ల ఎస్ఎస్ నుండి వెలువడే 11 కేవీ పెద్దమ్మ గుడి ఫీడర్ మధ్యాహ్నము 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు ప్రభావిత ప్రాంతాలు జై శ్రీరామ్ కాలనీ, కనకదుర్గ నగర్, సిరిపురం కాలనీ, పెద్దమ్మ గుడి ప్రాంతం, గాంధీనగర్ ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయబడుతుంది. పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని ఏఈ హరినాథ్ సగ్గు ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రులను కలిసిన కాంగ్రెస్ నేత ఉదయ్ బృందం సభ్యులు



**శేరిలింగంపల్లి, మే 2 (నిఘా న్యూస్):** మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లని మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి భవిష్యత్తుపై సాధారణంగా చర్చ జరిగిందని, పార్టీ పటిష్టత, ప్రజల శ్రేయస్సు కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని యలమంచి టీం సభ్యులకు మంత్రులు సూచించారు. తెలంగాణ మెరుగైన భవిష్యత్తు దిశగా మా ప్రయాణంలో మంత్రి విలువైన సమయం కేటాయించి మార్గదర్శనం చేస్తూ ప్రోత్సహిస్తున్న మంత్రులకు ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, మే 2 (నిఘా న్యూస్):** ఈ నెల 4వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగాం 2 వున్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు, ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4,680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుందంగా, జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే%ఎ%పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీ లు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధించ బడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఫుడ్ ఇండియా ఎక్స్‌పో స్పాన్సర్‌గా కేఆర్‌బీఎల్



**హైదరాబాద్, మే 2 (నిఘా న్యూస్):** ఆహార పరిశ్రమలో గ్లోబల్ లీడర్, ప్రపంచంలోని నెం.1 ఇండియా గేట్ బాస్మతి రైస్ మాతృసంస్థ అయిన కేఆర్‌బీఎల్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని ప్రీమియర్ ఫుడ్ ఇండియా ఎక్స్‌పో–2025కు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుందని కేఆర్‌బీఎల్ మోడర్న్ ట్రేడ్, ఈ–కామర్స్ విభాగం మార్కెటింగ్, బిజినెస్ హెడ్ కునాల్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో ప్రధానంగా కేఆర్‌బీఎల్ వారి ప్రధానమైన ఉత్పత్తులు ఇండియా గేట్ బాస్మతి రైస్, యూనిటీ బాస్మతి రైస్, జఝ్రీన్ బాస్మతి రైస్‌లత పాటు ఇటీవలే విడుదల చేసిన బిర్యానీ మసాలాను కూడా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులను సన్మానించిన గ్రామ నేతలు



**ముస్తాబాద్, మే 2(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అత్యున్నత మార్కులు సాధించిన పదవ తరగతి విద్యార్థులను గ్రామ యువ నాయకులు అభినందించి సన్మానించారు. ఈ సంధర్భంగా యువ నాయకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోనే మన భవిష్యత్తు బాగుపడుతుందని బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు. మారుమూల గ్రామంలో కూడా కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ఇంత మంచి మార్కులు పొందడం అభినంద నీయమన్నారు. భవిష్యత్తులో చదువు కొరకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వంగపల్లి హారిక 552, లకావత్ గణేష్ 536, మాచర్ల శరణ్య 530, చేపూరి వర్ష 530, బాలిగారి వైష్ణవి 524, గీస వైష్ణవి 515, మెతుకు వర్షిని 504, రాగుల చరణ్ 511, రాచర్ల శివ సాయి 518 మార్కులు సాధించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి నిరంతరం నాణ్యమైన విద్యను అందించిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జంగరాజు, కావటి మహిపాల్, తోట ధర్మేందర్, బొబ్బిలి రాజశేఖర్,వంగపెల్లి వెంకటేష్, శ్రీను,ఉపాధ్యాయులు భూపతి, రాజిరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బార్కాస్ బాయ్స్ పాఠశాలలో పెరిగిన ఉత్తీర్ణతా శాతం



**బార్కాస్, మే 2 (నిఘా న్యూస్):** పదో తరగతి ఫలితాల్లో బార్కాస్ బాయ్స్ వన్ మైనార్టీ గురుకుల పాఠశాల 35 మంది విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. మొత్తంగా 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తము 600 మార్కులకు గాను షేక్ అయాన్ రషీద్ 555 మార్కులు సాధించి మొదటి స్థానంలో, బి.వినోద్ కుమార్ 530 మార్కులు సాధించి రెండవ స్థానంలో మేకల లోకేష్, 505 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. విద్యార్థులు అన్ని రంగాలలో విజయాన్ని సాధిస్తూ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులను అభినందించారు.

# కేంద్ర కుల గణన నిర్ణయం హర్షణీయం




**తూప్రాన్, మే 2 (నిఘా న్యూస్):** త్వరలో జరగనున్న జనగణనలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగిన పరిణామం అని మెదక్ జిల్లా బి సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్ హర్షం వ్యక్తపరిచారు. కులగణన చేయడం గొప్ప కాదు, పారదర్శకంగా చేయాలి. దాన్ని సమర్థ వంతంగా వినియోగించుకోవాలిలెక్కల ఆధారంగా అన్నివర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

# అమరావతికి తరలిన పెద్దపూడి కూటమి నేతలు



**పెదపూడి, మే 2 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడి నుండి విజయవాడ అమరావతికి రెండు బస్సులలో ప్రధాన మంత్రి మోడీచే మన రాష్ట్ర రాజధాని అమరావతి పున ప్రారంభనికి శుక్రవారం బయలు దేరాయి. ఒక బస్సు స్త్రీలకు ఒక బస్సు పురుషులతో నిండిపోయింది. పెదపూడి పెద్దాడ గొల్లలమామిడాడ రామేశ్వరం అచ్చుతాపురం కైకవోలు దోమాడ నుండి స్థానిక ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపు మేరకు విశేషంగా ప్రజలు హాజరయ్యారు. పెదపూడి లో ఒక బస్సు కు పెద్దలు పుట్టా గంగాధర్ చౌదరి బిజెపి జాతీయ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. అలాగే మామిడాడ నుండి బస్సును మండల తెలుగుదేశం అధ్యక్తిక కృష్ణ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఒక్కొక్క బస్సుకు మెడికల్ ప్రాక్టీషనర్ ఇన్చార్జిలను వేయడం జరిగిందని అందులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మంచినీళ్ల టిఫిన్లు అరేంజ్ చేశారని దెందులూరు కళ్యాణ మండపంలో భోజనాలు ఏర్పాటు జరిగిందని తిరిగి వచ్చేటప్పుడు మళ్లీ అదే కళ్యాణి మండపంలో భోజనాలు ఏర్పాటు ఉన్నాయని చెప్పారు. మొత్తం రెండు బస్సుల్లో 80 మంది వరకు ఉత్సాహవంతులు మోడీని చూడడానికి బయలుదేరారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కన్వీనర్ రావాడ నాగు బిజెపి నాయకులు మేడపాటి వరప్రసాద్ రెడ్డి కాకి సత్యనారాయణ, మండల బిజెపి నాయకులు శివ,ఎంపీడీవో కొవ్వూరు నరేందర్ రెడ్డి పెదపూడి మండలం పరిపాలనాధికారి శ్రీనివాస్, మామిడాడ కార్యదర్శి కనక నాగేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ రమణ థియేటర్‌లో యువకుల విధ్వంసం




**అంబర్‌పేటం, మే 2(నిఘా న్యూస్):** అంబర్ పేట శ్రీ రమణ థియేటర్ లో గురువారం హిట్–3 తెలుగు సినిమా విడుదల సందర్భంగా, కొందరు యువకులు టికెట్లు తీసుకోకుండా దౌర్జన్యంగా సినిమా హాల్లోకి ప్రవేశించారు. ఈ విషయాన్ని గమనించిన థియేటర్ సిబ్బంది మీ వద్ద ఉన్న టికెట్లు చూపించమని అడగడంతో యువకులు వారిపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. గురువారం ఉదయం 11 గంటలకు మార్నింగ్ షో సందర్భంగా బతుకమ్మ కుంట చెంచు బస్తీకి చెందిన ఏడుగురు యువకులు టికెట్ లేకుండా సినిమా హాల్లోకి ప్రవేశించి టికెట్లు తీసుకున్న ప్రేక్షకుల సీట్లు కూర్చుని సినిమా చూస్తున్నారు. ఈ విషయాన్ని కొందరు ప్రేక్షకులు థియేటర్ సిబ్బంది దృష్టికి తీసుకురాగా, వారు వెంటనే సినిమా హాల్లోకి వెళ్లి మీ టిక్కెట్లు చూపించమని అడిగారు. మావద్ద టికెట్లు లేవు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ సదరు యువకులు థియేటర్ సిబ్బందిపై దాడి చేసి కొట్టారు. దీంతో థియేటర్ మేనేజర్ నరసింహారెడ్డి వెంటనే అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే థియేటర్ వద్దకు చేరుకుని యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రతిసారి కొత్త సినిమా విడుదల సందర్భంగా యువకులు మద్యం,గంజాయి సేవించి థియేటర్ కు వచ్చి ప్రేక్షకులకు ఇబ్బంది కలిగిస్తున్నారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మేనేజర్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసును ఎస్ఐ విజయ్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం




**మోత్కూరు, మే 2 (నిఘా న్యూస్):** షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్ మెంట్ ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని పలు ఎస్సి,ఎస్టీ కేసులపై,ఎస్సి,ఎస్టీ ఉద్యోగులపై జరుగుతున్నా కుట్రపూరిత చర్యలు, వేధింపుల గురించి మాట్లాడి, వివిధ శాఖల్లో నుండి ఎస్సి,ఎస్టీ ప్రజలకు న్యాయపరంగా జరగాల్సిన పనులు జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం సభ్యులు లేవనెత్తిన అంశాలు,మాట్లాడే విధానం పై వారికి ఎస్సి,ఎస్టీ ల పక్షాన ఉన్న కమిట్ మెంట్ తో పనిచేస్తున్న విధానం పై భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ వీరారెడ్డి,అడిషనల్ డీసీపీ లక్ష్మినారాయణ, ఆర్డీఓ కృష్ణరెడ్డి, డిఆర్డీఓ నాగిరెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి,జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ వసంత కుమారి,భువనగిరి ఏసీపీ రాహుల్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్,ఎస్సి కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్,డివీఅండ్ ఎంసి సభ్యులు లతోపాటు జిల్లా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'నీట్'ను పకడ్బందీగా నిర్వహించాలి



### ఎమ్మార్వో వాణి రెడ్డి ,ఏసీపి చక్రపాణి

**ఉప్పల్, మే 2 (నిఘా న్యూస్):** నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణి రెడ్డి, మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి అధికారులకు సూచించారు. శుక్రవారం ఉప్పల్ లోని కేంద్ర విద్యాలయం 1,2 కేంద్రంలోని పరీక్ష ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని వారు పేర్కొన్నారు. సీసీ కెమెరాల పనితీరు సరి చూసుకోవాలని,నూతన కెమెరాలను అమర్చాలని, విద్యుత్ అంతరాయం లేకుండా,తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.

పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు గంటముందు హాజరు కావాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎలక్షన్ రెడ్డి,ఎస్ఐ లు మాధవరెడ్డి, మధు ,ఉప్పల్ ఆర్,ఐ సామ్సన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేట సిఐగా కిరణ్ కుమార్



**అంబర్‌పేట, మే 2(నిఘా న్యూస్):** అంబర్ పేట పోలీస్ స్టేషన్ కొత్త ఇన్స్పెక్టర్ గా టి. కిరణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఇన్స్పెక్టర్ అశోక్ ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సిబి ఆనంద్ సిసిఎస్ డిడి కి బదిలీ చేసి ఆయన స్థానంలో కిరణ్ కుమార్ ను నియమించారు. 2004 బ్యాచ్ కు చెందిన కిరణ్ కుమార్ 2012 నుంచి 2015 వరకు ఉప్పల్ ఎస్సైగా పని చేశారు. అనంతరం హయత్ నగర్ ఎస్సైగా పని చేశారు. 2017లో ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన ఆయన ఘట్ కేసర్ క్రైం సీఐగా పని చేశారు. అనంతరం సైబర్ క్రైం ఇన్స్పెక్టర్ గా రెండేండ్లు విధులు నిర్వహించారు. నాచారం సీఐగా రెండున్నర సంవత్సరాలు, నాంపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా ఏడాది పాటు ఆయన విధులు నిర్వహించారు. ట్రాఫిక్ నుంచి ఆయన బదిలీపై అంబర్ పేట కు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# ఈస్ట్ జోన్ ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ గా మల్లీశ్వరి



**అంబర్‌పేట, మే 2(నిఘా న్యూస్):** తూర్పు మండలం ఉమెన్ పోలీస్ స్టేషన్ (అంబర్ పేట) కొత్త ఇన్స్పెక్టర్ గా కె. మల్లీశ్వరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఉమెన్ పీఎస్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన పి. మహేష్ గౌడ్ శాలిబండ ఇన్స్పెక్టర్ గా బదిలీ పై వెళ్లారు. ఆయన స్థానంలో మల్లేశ్వరి నియమితులయ్యారు. 2009కు చెందిన ఆమె నల్గొండ జిల్లాలో, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైగా పని చేశారు. 2023లో మల్లీశ్వరి ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన అనంతరం ఆమె అంబర్ పేట అడిషనల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

# కోయగూడెంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కుటుంబ సభ్యులు



**టేకులపల్లి, మే 2 (నిఘా న్యూస్):** టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం నందు ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ దేవతలు బొడ్రాయి, ధ్వజ స్థంభం, ఆంజనేయ స్వామి,ముత్యాలమ్మవిగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్‌ఉమా దంపతులు పాల్గొని వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు

# పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 2 (నిఘా న్యూస్):** పదవ తరగతి ఫలితాల్లో ఉన్నత మార్కులు సాధించిన అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి బండరావిరాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో స్వేరో సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వేరోస్ నెట్వర్క్ మాజీ వైస్ చైర్మన్ కందికంటి విజయ్ కుమార్ మొదట నాలుగు స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బంగారి నిహారిక (518), వల్లపు ఐశ్వర్య(509), పల్లపు అఖిల్(500), కందికంటి అనన్య(492) బ్రాండెడ్ కాలేజీ బ్యాగ్స్ అందించి పూల బొకే శాలువాతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇక్కడితో ఆగకుండా ఉన్నత విద్యను అభ్యసించి మిగతా వాళ్లకు ఆదర్శనంగా నిలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంత గొప్ప మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రతిభ చాటడానికి కృషిచేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియచేశారు. గ్రామ పాఠశాల అభివృద్ధి, విద్యను ప్రోత్సహించడం కోసం తాను, మరియు స్వేరో నాయకులు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్వేరో నాయకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**వలిగొండ, మే 2(నిఘా న్యూస్):** వలిగొండ మండలం దుప్పల్లి గ్రామంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు గురువారం వలిగొండ ఎస్సై వి.యుగేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుపెల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కట్టెల నరసయ్య తండ్రి రాములు, నీల రవి తండ్రి చంద్రయ్య, పల్సం నరసయ్య తండ్రి లక్ష్మయ్యకు చెందిన మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్



**రామన్నపేట, మే 2(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేట కు చెందిన ధీరజ్ కుమార్ ఎంపీసీ లో 98.09శాతం, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల వలిగొండ గంజి సరస్వతి బైపిసి లో 96. 59శాతం ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్ట కు చెందిన అభిలాష్ హెచ్ఈసి లో 93. 40% ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటకు చెందిన శ్రేష్ట సీఈసీలో 91. 60 శాతం రామన్నపేటకు చెందిన నందిని ఎం ఎల్ టీ లో 98. 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరి తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఐదు మందికి సైకిల్ లు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ వీరారెడ్డి, ఆర్ డి వో కృష్ణారెడ్డి, డి ఆర్ డి ఏ ఓ నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, ఎస్సీ షెడ్యూల్ కులాల శాఖ అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఇన్చార్జి విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరూరులో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర




**వలిగొండ, మే 2(నిఘా న్యూస్):** వలిగొండ మండలం అరూరు గ్రామం ఆల్ ఇండియా పిలుపు మేరకు కాంగ్రెస్ చేపట్టిన జై బాపు జై భీమ్ సంవిధాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. మహాత్మ గాంధీ కి,అంబేద్కర్ కు పూలమాలవేసి అరూరు గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మార్కెట్ చైర్మన్ భీమ్ నాయక్, మాజీ వలిగొండ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాసు, వలిగొండ మండలఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనుక చారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త రవి కుమార,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, ఆరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కల్లెం బాలశంకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, పిట్టల సుధాకర్, రేఖ మచ్చ గిరి, ఎర్ర సాయి గౌడ్, ఆవుల అంజయ్య,ఆవుల సత్యనారాయణ, పోలేపాక రమేష్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుబంధ విభాగాల కమిటీలు పూర్తి చేయండి

### చిత్తూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి



**తిరుపతి, మే 2 (నిఘా న్యూస్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు, క్లస్టర్ అధ్యక్షులతో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భూమన మాట్లాడుతూ త్వరితగతిన అనుబంధ విభాగ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కలసికట్టుగా పని చేస్తూ, ఇబ్బందులను అదిగమించి కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**మధిర, మే 2(నిఘా న్యూస్):** మండలంలోని వంగవీడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఇద్దరిని మధిర రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి తన సిబ్బంది ధర్మ, శంకర్, తిరుపతితో కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక బైక్ (ఏపీ 20ఏ హెచ్ 9392) రూ.1200 నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు తప్పించుకొని పోయారని, వారిని కూడా పట్టుకుంటామని అన్నారు. పేక ఆడుతూ పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ లక్ష్మీ భార్గవి హెచ్చరించారు.

# గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిద్దాం

- తిరుపతి మున్సిపల్ మేయర్ డాక్టర్ శిరీష
- భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..
- కమిషనర్ ఎన్.మౌర్య..



**తిరుపతి, మే 2(నిఘా న్యూస్):** ఎంతో ప్రాశస్త్యం కలిగిన తిరుపతి తాతయ్యగుంట గంగ జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ఈ నెల ఆరు నుండి జరగనున్న గంగమ్మ జాతర నేపథ్యంలో గురువారం ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లను మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ, తుడా, ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉందని అన్నారు. అటువంటి జాతరను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు తమవంతు కృషి చేయాలని అన్నారు. ఈ యేడు కూడా అందరూ కలసి కట్టుగా జాతరను ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ జాతర వైశిష్ట్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అధికారి, సిబ్బంది అన్ని ఏర్పాట్లు పక్కగా చేసేందుకు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా భక్తులకు అవసరమైన త్రాగునీరు, పారిశుద్ధ్యం పై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. నగరపాలక సంస్థ, తుడా, టిటిడి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించి పక్కగా చేయాలని అన్నారు. భక్తులకు మరుగుదొడ్లు, క్యూ లైన్లు ఉండేలా చూడాలని అన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆలయ ఈవో జయకుమార్, నగరపాలక సంస్థ, తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, మునిసిపల్ ఇంజినీర్ తులసుకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, టిటిడి,తుడా, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# త్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



**వరంగల్, మే 2 (నిఘా న్యూస్):** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్లో బుధవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి ప్రోత్సహించుటకు గాను ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దావత్ ఇస్తానని చెప్పిన క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులను జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకు రాగలిగామని అన్నారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


# మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**కరీంనగర్. మే 2 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు మండలంలో జనగణన కులగణన నిర్వహిస్తామని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ. మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ )చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ జనగణన, కులగణనా లెక్కిస్తామని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని అన్నారు. కులగణన ద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. భారతదేశంలో ఉన్న అక్రమ చొరబాటుదారుల వివరాలు కూడా దీనిద్వారా తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి నాయకులు సొన్నాకుల శ్రీనివాస్,మాచర్ల కోటేశ్వర్, అడప రవి, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మీస రమణయ్య, మచ్చ రవీందర్, నందగిరి బలరాం, మియాపురం పనింద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పాలగుటపల్లిలో పీఎండీఎస్ కిట్స్ పంపిణీ

### మండల వ్యవసాయ అధికారిణి పుష్పావతి



**చంద్రగిరిద, మే 2(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజక వర్గం పాకాల మండలం ఈ-పాలగుటపల్లి పంచాయతీలో పీఎండీఎస్ కిట్స్ ప్రిపరేషన్ శుక్రవారం రైతులకు మండల వ్యవసాయ అధికారిణి పుష్పావతి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమము నందు డిపిఎం షణ్ముఖం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా తమ పొలంలో పీఎండిఎస్ వేయవలసిందిగా కోరారు. తమకున్న పొలంలో కొంత భాగం తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయవలసిందిగా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రసాయన పురుగుమందులు లేని ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడం కోసం ప్రకృతి వ్యవసాయం ఒకటే మార్గం అని తెలియజేశారు. ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేస్తూ,వాయు, భూ కాలుష్య నివారణ కోసం మన వంతు ప్రయత్నం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముఖం,అడిషనల్ డిస్టిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పట్టాభి రామిరెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీదేవి,మండల కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ రాధాకృష్ణ ఐసిఆర్పీలు,లీడ్ ఫార్మర్స్,రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు... 600 చదరపు అడుగులకు మించొద్దు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్, మే 2 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజు కారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శు క్రవారం చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ద ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్, లా అండ్ ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం, సైబరాబాదు డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టరు రాధికాగుప్తా, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి నగరి వీధిలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న కార్మికులతో వారికి హక్కులు విధులు గురించి తెలియజేయడం ప్రతి ఒక్కరూ కార్డుల కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ దీన్ని తీసుకోవాలని దాని వల్ల ఉపయోగాలు చాలానే ఉన్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుమ్మల రాజేశ్వరరావు, అరుణ్, ఉదయ భాస్కర్, బాబా ఫరీద్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

– శ్రీకాళహస్తి, మే 2 (నిఘా న్యూస్):

## శ్రీ కాళహస్తిలో ఆదిశంకరాచార్యుల జయంతి



**శ్రీకాళహస్తి, మే 2 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి జయంతి సందర్భంగా దేవస్థానం ప్రాంగణం కళావేదిక వద్ద శ్రీ శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల స్వామి వారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, దేవస్థానం సూపర్డెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్,దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, వేద పండితులు శివప్రసాద్ శర్మ,శ్రీనివాసులు శర్మ దేవస్థానం పౌరోహితులు అర్ధగిరి మరియు దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, మే 2 (నిఘా న్యూస్):** కాలనీల అభివృద్ధిలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు ప్రభుత్వానికి తోడ్పాటు అందించడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శాంతినగర్ శ్రీ నగర్ జంట కాలనీల యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు కాలుష్యానికి చిరునామాగా నిలిచిన పటాన్చెరు పట్టణం నేడు శరవేగంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, నర్రా బిక్షపతి, కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రూరల్ తాసిల్దార్ గా రాజేష్



**కరీంనగర్‌రూరల్, మే2 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం నూతన తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజేష్ ని దుర్శెడ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సంపత్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజపేటలో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర




**రాజపేట, మే 2(నిఘా న్యూస్):** రాజపేట మండల కేంద్రంలోని సింగారం కాలువ పల్లి, గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సమ్మిదా కార్యక్రమాన్ని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా పాదయాత్ర ద్వారా మాత్మ గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ కోసం వివరించి నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలి మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లెం పాండు గౌడ్ రాజపేట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ మాతగా భద్రకాళి అమ్మవారు





## భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవం

**వరంగల్, మే 2 (నిఘా న్యూస్):** కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడుచున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో నాల్గవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉష,కాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరాచార్య జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం చతు:స్థానార్చన, ఉత్సవాంగ నిత్యబలి పూర్తిచేసి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి సింహవాహనం మీద ఊరేగింపు జరిపారు. సాయంకాలం గజవాహనం మీద శ్రీలక్ష్మీమాతగా అలంకరించి ఊరేగించి దేవస్థాన ప్రాంగణంలో సుందరంగా నిర్మించిన కళ్యాణ మండపంలోకి శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ సుందర మూర్తులను వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని అధికారులు అర్చకులు ఆధ్వర్యవములో అర్చకుల పరస్పర సమన్వయంతో నిర్వహించడం ఒక దివ్యానుభూతిని కలిగించింది.

కార్యక్రమాలకు ఉభయదాతలైన కమ్మసేవా సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేసిన అనంతరం మధ్యాహ్నం దాదాపు మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు. శుక్రవారం కూడా కావడంతో భక్తులు వవేలాదిగా గుడికి పోటెత్తారు. కమ్మసేవా సంఘం, వరంగల్ వారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు జరిపిన అన్నదానం భక్తుల ప్రశంసలకు పాత్రమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో హైదరాబాదు కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ , దిల్సుక్నగర్ కమ్మసేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.వి. కృష్ణప్రసాద్, తెలంగాణా రాష్ట్ర కమ్మ సేవా సంఘం కోశాధికారీ రత్నాకర్రావు మరియు వరంగల్ జిల్లా కమ్మకుల ప్రముఖులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి అభిషేకం అనంతరం ముత్తయిదువులు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

అనంతరం యోక్త్ర మంగళ్యధారణము అక్షతారోపణము (తలంబ్రాలు) ఇత్యాది భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ ఘట్టాన్ని అర్చకులు సుస్వర మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ముఖ్యఅర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నర్సింహశర్మ, స్మార్త విశారద గణేశ ఆత్రేయ శర్మచే నిర్వహింపబడిన కళ్యాణోత్సవ తంతు తంతు భక్తులకు నేత్రోత్సవాన్ని కలిగించింది. ఈ సందర్భముగా ప్రముఖ అద్వైత వేదాంత శాస్త్ర పండితులు "వేదరత్న" బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ జరిపిన శివకళ్యాణ వైభవము ప్రవచనము శ్రోతలను అలరింపజేసింది. ప్రకృతి సిద్ధమైన భద్రకాళీ దేవస్థాన వాతావరణం ఆలయ ప్రాంగణంలో ఒకవైపు, అర్చకులు నిర్వహించే తంతు వేదమంత్రాలు ఇంకొకవైపు వేణుగోపాల శర్మ ప్రవచనం మిరుమిట్లు గొలిపే విద్యుదీపకాంతులు మాటల్లో చెప్పడానికి అందని ఒక దివ్యమైన మధురానుభూతిని భక్తులకు ప్రసాదించింది. ఈ కళ్యాణోత్సవం అనంతరం రుచికరమైన విందు భోజనం భక్తులందరికీ కళ్యాణ ప్రసాదముగా అందజేశారు.

## క్షుద్ర పూజల్లో... బాలికను బలి కోరలేదు

### శాంతి పూజలు జరిపారు : డిఎస్పీ సత్తయ్య గౌడ్



**సంగారెడ్డి, మే 2(నిఘా న్యూస్):** మూఢ నమ్మకలతో మానవులు బలి%శీ%చే విధానం కొనసాగిస్తున్నారనే నిరాధార వార్తలు రాయడం సబబు కాదని వాస్తవాలు తెలుసుకొని వార్తలు రాయాలని డి ఎస్పీ సత్తాయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం పేట పోలిస్టేషన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్షుద్రపూజాలు జరుపుతున్నారనే సమాచారం ఇవ్వటంతో పోలీసులు చేరుకొని విచారించరాని పేర్కొన్నారు. సదాశివ పేట పట్టణంలో కారా?నాలో అర్ధ రాత్రి క్షుద్ర పూజలు చేసే ముఠాను అదుపులోకి తీసుకొవడం జరిగిందనన్నారు. ఆ స్థలంలో తన వ్యాపారం బాగులేక పోవడంతో బీహార్ నుంచి పూజారిని పిలిచి శాంతి పూజ చేస్తున్నారని తెలిపారన్నారు. ఆ సమయం లో మరో మిత్రుడు తన ఇంటి విషయంలో బాగు లేదని, మరి వ్యాపారంలో సరిగా లేదని తను కూడా శాంతి పూజ చేయాలని తన ఎనిమిది ఏళ్ల కూతురితో వచ్చారని పేర్కొన్నారు. బాలికను బలికను బలి కోరలేదన్నారు. అనుమనాస్పద వార్తలు ప్రచురించే సమయంలో అధికారుల సుచనలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి ఐ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్యకు బీసీ సంఘర్షణ సమితి సన్మానం

### ఉద్యోగంలో పదవీ విరమణ : ఉద్యమాలలో జీవితకాలం




**తిరుపతి, మే 2(నిఘా న్యూస్):** టీటీడీ ఉద్యోగి రామచంద్రయ్య యాదవ్ కు బిసి సంఘర్షణ సమితి నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో శుక్రవారం బి సి సంఘర్షణ సమితి నాయకులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగం చేస్తూ తన పదవీకాలంలో భక్తుల సౌకర్యార్థం అధికారులతో వినాయక విషయాలు చర్చించి సాధించి అలాగే టిటిడి ఉద్యోగులలో బీసీ సంఘాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి పని చేసి పదవి విరమణ పొందిన రామచంద్రయ్య యాదవ్ ను బీసీ సంఘర్షణ సమితి నాయకులు అందరం కలిసి ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య అలాగే కోర్ కమిటీ సభ్యులు వి కేసులు అలాగే మహిళా సభ్యురాలు బి విజయలక్ష్మి, అశోక్, విడగొట్టి రమణ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడులో పెన్షన్ల పంపిణీ



**కొలిమిగుండ్ల, మే 2 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడు గ్రామంలో పెన్షన్దారుడైన చిన్న లక్ష్మన్న మార్చి నెలలో అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. మృతుని భార్య దేవ కర్ణమ్మకు పెన్షన్స్ కింగ్ ద్వారా మే నెల నుండి నాలుగు వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేసినట్లు పంచాయతీ అధికారిని అమరావతి శుక్రవారం తెలిపారు. గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి అధికారులు కలిసి బాధిత కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి పెన్షన్ డబ్బులను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎం.వి శివరామిరెడ్డి, వి ఎన్ చౌడయ్య గ్రామపంచాయతీ సెక్రటరీ అమరావతి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తత్త్వ చింతనపై... చెరగని ముద్ర వేసిన ఆది శంకరులు

### ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ, మే 2 (నిఘా న్యూస్):** అద్వైత సిద్ధాంతకర్త ఆదిశంకరాచార్యులు దైవాంశ సంభూతుడని, అతి పిన్న వయసులోనే అపారమైన ప్రజ్ఞ, శాస్త్ర పాండిత్యాని కలిగిన ధీశాలి అని ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత డాక్టర్ దివి హాయగ్రీవాచార్యులు అన్నారు. ఆళ్ళగడ్డ పట్టణం మల్లికార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా వారు శంకర వైభవంపై ప్రవచించారు. ముప్పై రెండు సంవత్సరాల వయసులోనే దేశం నలుచెరగులా పీఠాలను ఏర్పాటు చేసి, ఈ దేశ, సంస్కృతులను కాపాడుటకు కృషి చేసిన కారణ జన్ముడని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు, అలంకరణ, గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకరాచార్య ఆలయ ధర్మకర్త విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్, బెంగుళూరు ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శేష శైలేంద్ర , తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంకరాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాళ్లకల్ గ్రామంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మనోహరాబాద్, మే 2 (నిఘా న్యూస్):** 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో కుల గణన చేపట్టలేదు బీసీల హక్కులను కాలరాయడం బీసీల హక్కులను అణిచి వేయడం బీసీల రిజర్వేషన్లు అనిచివేయడమే కాంగ్రెస్ చరిత్ర, కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో కులగణన జనగణన ఆమోదం చేసినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ కాళ్లకల్ గ్రామంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, బీజేపీ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్, గ్రామ బూత్ ఈరక్క గోపాల్, మండల నాయకులు ఎర్ర కృష్ణ, కరాటే మల్లేష్, వీరబోయిన నాగేందర్, మామిండ్ల ప్రణయ్, వెంకటోల్ల హరిబాబు గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట పనులు వేగవంతం చేయాలి

### బతుకమ్మ కుంటను సందర్శించేందుకు సీఎం రేవంత్ వచ్చే అవకాశం

### పనుల పురోగతిని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**అంబర్పేట, మే 2(నిఘా న్యూస్):** రానున్న వర్షాకాలం ప్రారంభం అయ్యేనాటికి అంబర్ పేట బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను ఓ కొలిక్కి తీసుకురావాలని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ల ను ఆదేశించారు. అంబర్ పేట బతుకమ్మ కుంట లో జరుగుతున్న కుంట పునరుద్ధరణ పనులను శుక్రవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అయితే పనులు తొందరగా చేయడానికి కరెంటు సమస్య అడ్డంకిగా ఉందని అధికారులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను సంబంధిత నోడల్ అధికారితో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. కుంటలో ఎక్కడెక్కడ ఏఏ పనులు చేస్తున్నారని అడిగారు. మరో 10 రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ కుంట సందర్శనకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అప్పటిలోగా బతుకమ్మ కుంటకు ఒక రూపం వచ్చేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ పనుల విషయమై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దృష్టికి కూడా తీసుకువెళ్లాలని, ఆయనకు వివరించి అవసరమైతే కుంటకు తీసుకువచ్చి పనులను చూపించాలని అధికారులకు కమిషనర్ సూచించారు.

## బాలాజీ నగర్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**బాలాపూర్, మే 2 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13 డివిజన పరిధిలోని బాలాజీ నగర్, సుల్తాన్పూర్ లలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి రాజ్యాంగం పరిరక్షణ, రాజ్యాంగ విలువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలు నాయక్ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, క్యారెగారి శ్రీధర్, క్రిస్టియన్ మైనారిటీ నాయకురాలు అరుణ్ జ్యోతి, స్థానిక పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లాకు నూతన జిల్లా జడ్జిగా వచ్చిన బోయ శ్రీనివాసులు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోర్టు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు.**

– నారాయణపేట, మే 2 (నిఘా న్యూస్):

## వైసీపీ నేతలు ఆస్తుల విధ్వంసానికి కూటమి కుట్రలు

### తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి



**తిరుపతి, మే 2 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ సర్పంచ్ చెలికం నాగరాజు రెడ్డికి చెందిన సుమారు రూ.10 లక్షల విలువైన టేకు దుంగలను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి తగలబెట్టిన ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ విషయం తెలిసిన వెంటనే తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి ఇనగలూరు గ్రామానికి చేరుకుని సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం బాధితుడు నాగరాజు రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కూటమికి ఓటు వేయలేదు అన్న కారణంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆస్తుల ధ్వంసానికి కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని ఎంపీ అన్నారు. ఈ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని అందరూ కలిసికట్టుగా కూటమి కుయుక్తులను తిప్పికొడతామని చెప్పారు. కూటమి ప్రభుత్వం పగ, ప్రతీకారాలతో పాలన మరిచారని ఎంపి ఏద్దేవా చేశారు. పోలీసు అధికారులు ఘటనపై దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకొనేలా చేస్తామని ఎంపీ హెచ్చరించారు. అనంతరం గ్రామస్థులతో ఎంపీ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవకతవకలపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతున్నాయని పని చేసిన దినాల కంటే తక్కువ దినాలు నమోదు చేస్తున్నారని, అసలు పని చేయని కొందరికి లబ్ధి చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ, డ్వామా అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం, రిజర్వేషన్లను పెంచుతూ ఉభయ సభల్లో చేసే బిల్లుకు ఏప్రిల్ 8న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ వర్మకి టీ,పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీలు ,విజయశాంతి కార్పొరేషన్ల చైర్మన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు గవర్నర్ కు పూల బొకేను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

– హైదరాబాద్, మే 2 (నిఘా న్యూస్):

## శంకర్ గౌడ్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ



**వలిగొండ, మే 2 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు. మాద శంకర్ గౌడ్ అత్యవసర చికిత్స నిమిత్తం పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ చేరి చికిత్స అనంతరం మల్లాపూర్ లోని తన నివాసంలో ఉంటున్న మాద శంకర్ గౌడ్ ను మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, మల్లాపూర్ డివిజన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నెల్లుట్ల శ్రీనివాస్ గౌడ్, లంబు శీనన్న, బండి అశోక్ గౌడ్, మడిపడి అంజనేయులు, కోమల కుమార్, ధోని, జువ్వగాని శ్రీకాంత్ గౌడ్, పల్లె శంకర్ గౌడ్ శ్రీకాంత్ యాదవ్, ఎర్రగుంట స్వామి, నాగయపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ పార్టీని ప్రజల మధ్యకు తీసుకెళ్లాలి

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఈడా శేషగిరిరావు



**నర్సాపూర్, మే 2 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఈడా శేషగిరిరావు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టవలసిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అంబుజ బుడ్డయ్య ప్రధాన కార్యదర్శి రఘునాథ్ గౌడ్ మొగిలి కోశాధికారి తల్లాడ నందకిషోర్ హైకోర్టు న్యాయవాది ధనలక్ష్మి మెదక్ జిల్లా అధ్యక్షుడు నవీన్ కుమార్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మైనార్టీ అధ్యక్షులు పసియోద్దీన్ శివకుమార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు



**ఖమ్మం, మే 2 (నిఘా న్యూస్):** తాను 1978, 1979 కాలంలో జాతీయ అథ్లెటిక్స్ లో 400 మీటర్ల విభాగంలో ఆడానని, అప్పట్లో రన్నింగ్ ట్రాక్ కోసం సరైన సౌకర్యాలు ఉండేవి కావని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, షటిల్ కోర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా.. ఎంపీ రఘురాం రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో బొగ్గు, ఇతర పదార్థాలతో ట్రాక్లు ఏర్పాటు చేసేవారని.. ఢిల్లీలో మాత్రమే సింథటిక్ ట్రాక్ ఉండేదని, ఎంతో వింతగా చూసేవారమని గుర్తుచేశారు. ప్రస్తుతం ఖమ్మం నగరంలో రూ. 8.50 కోట్లతో ఏర్పాటు కాను%శీ%డడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డి ఎస్డీఓ సునీల్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మే 5 నుంచి రాష్ట్రవ్యాప్తంగా

# రెవెన్యూ సదస్సులు






**సంగారెడ్డి, మే 2(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం భూ భారతి చట్టం తెచ్చిందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి పై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మే నెల చివరి వరకు ప్రతి భూ భారతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.భూ సేకరణ జరిగిన భూముల వివరాలు వెంటనే అప్ డేట్ చేయాలని సూచించారు ఈ నెలలో విద్యార్థులకు నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలని సంబదిత అధికారులను ఆదేశించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించా లన్నారు. భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కారాం చేయాల న్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్‌లు మాధురి, చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ నెల 5 నుంచి మే 20వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహా యించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించలన్నారు. భూ సమస్యల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచిం చారు. జూన్ 2వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్‌లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసర మైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచిం చారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు.మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగినపొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమమని అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుం దని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. ఈ నెల 5 నుంచి 20 వరకు రెవెన్యూ అధికారులు టీంలు ఏర్పాటు చేసి గ్రామ రెవెన్యూలు సదస్సులు నిర్వహించి గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ అధికారులు, గృహనిర్మాణ సంస్థ అధికారులు, సంబంధిత అధికారులకు సూచించారు.

## కాంగ్రెస్‌లో పనిచేసే నాయకులకు మంచి పదవులు

### రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం



**సత్తుపల్లి, మే 2(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా మంచి పదవులు లభిస్తాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి లోని ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభా ప్రాంగణం వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభానికి ముందు పహల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికి మౌనం పాటించారు.పార్టీ సంస్థాగత నిర్మాణం ఇన్ చార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. గ్రామ, మండల స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి పాలన నడుస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీల్లో అత్యధికంగా అమలవుతున్నాయని చెప్పారు. నాయకులంతా గ్రామ గ్రామాన ప్రజల చెంతకు మన పథకాలను తీసుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ అనిల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన వాసాల నడుమ ఆక్రమ సెల్లార్ తవ్వకం

### దెబ్బతింటున్న చుట్టుపక్కల ఇండ్లు

### జిహెచ్ఎంసి కమిషనర్ కు స్థానికుల ఫిర్యాదు



**ముషీరాబాద్, మే 2(నిఘా న్యూస్):** అడిక్ మెట్ డివిజన్ లలితానగర్ కాలనీలో జనవాసాల నడుమ ఓ ఇంటి యజమాని నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ కోసం భారీ తవ్వకాలు జరిపి బహుళ అంతస్తుల భవన నిర్మాణ పనులు చేపడుతున్న జిహెచ్ఎంసి సర్కిల్ -16( ముషీరాబాద్) టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. 500 చదరపు గజాల స్థలంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టాడు. దీనికి గాను ఆయన ఆ స్థలంలో భారీ సెల్లార్ నిర్మాణం కోసం తవ్వకాలు జరిపాడు. ఈ తవ్వకాల కారణంగా చుట్టుపక్కల ఉన్న ఇండ్లు పూర్తిగా దెబ్బతిని నష్టపోయామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్లర్ తీయడానికి జిహెచ్ఎంసి అనుమతి లేనప్పటికీ యజమాని సెల్లర్ కోసం తవ్వకాలు జరపడం వలన, కొన్ని ఇండ్ల గోడలు పగుళ్లు తేలాయని వారంటున్నారు. ఈ అక్రమ సెల్లార్ తవ్వకాలపై సామాజిక కార్యకర్త బల్వంత్ రావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గత నెల 26వ తేదీన కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు సర్కిల్ 16 టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు ఇంటి యజమానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. యధావిధిగా పనులు జరుగుతున్నాయని వారు అంటున్నారు. అక్రమ సెల్లార్ తవ్వకాల కారణంగా భవిష్యత్తులో కూడా తమ ఇళ్లకు ప్రమాదం పొంచి ఉందని,వర్షం వచ్చినప్పుడు వరద నీరు చేరి తమ ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భవన యజమానితో కుమ్మక్కైనట్లు అయినట్లు అనుమానాలు వస్తున్నాయని ప్రజలు అంటున్నారు.

## బస్సు ఎక్కుతూ కిందపడ్డా, ఆపని డ్రైవర్

### 10 కి.మీ. ఛేజ్ చేసి నిలదీసిన మహిళ




**ఉప్పల్, మే 2 (నిఘా న్యూస్):** తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో గొడవలు ఎక్కువయ్యాయి. టిక్కెట్టు డబ్బులు ఇవ్వలేదని, తను ఆపుకున్న సీట్లో ఇంకెవరో కూర్చొన్నారని, బస్సు ఆపలేదని, చేయి తాకిందని, కాలు తాకిందని, తోసుకుంటూ వెళ్లారని తరచుగా ఇలాంటి గొడవలు కనిపిస్తుంటాయి. అయితే ఇలాంటి ఘటనే హైదరాబాద్ ఉప్పల్ లో శుక్రవారం ఉదయం జరిగింది. తాను కింద పడినా, తన పిల్లలు ఎక్కే వరకు బస్సు ఆపలేదని 10 కిలో మీటర్లు వెంబడించిన ఓ మహిళ కండక్టర్, డ్రైవర్ ను నిలదీసింది. ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి ప్రతాప్ సింగారంకు వెళ్లే (ఏపీ 29 జెడ్ 3043 ఉప్పల్ డిపోకు చెందిన బస్సు) 284 ఆర్టీసీ బస్సు లో ఉదయం ఏడు గంటలకు గంటలకు ఓ మహిళ ప్రయాణికురాలు తన పిల్లలతో కలిసి ఎక్కేందుకు ప్రయత్నించింది. డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోవడంతో ఆ మహిళ బస్సు ఎక్కింది అయితే పిల్లలు మాత్రం కింద ఉండిపోవడంతో దూకి కింద పడడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో ఆగ్రహించిన ఆమె దాదాపు పది కిలోమీటర్లు బస్సులు చేసి బస్సు నాపే కండక్టర్ డ్రైవర్ ను నిలదీసింది. రోజు ఈ బస్సులోనే వెళుతుంటానని అయితే డ్రైవర్ ఉచిత బస్సు ప్రయాణికులను ఎక్కించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించిన వార్త మీడియాలో వైరల్ కావడంతో సంబంధించి అధికారులు దీనిపై విచారణ జరుగుతున్నట్లు తెలిసింది.

## ఎల్లమ్మ వాగు సందర్శించిన అధికారులు

### చెక్ డ్యాములు నిర్మించేందుకు పరిశీలన



**ముస్తాబాద్, మే 2 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ఎల్లమ్మ వాగుపై రెండు చెక్ డ్యాముల నిర్మాణం కోసం నీటి పారుదల ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవి కుమార్, ఏ ఈ ఓ వంశీ కృష్ణ ప్రతిపాదనలు పంపించడం జరిగింది. సూపరిండెంట్ ఇంజనీర్ పెద్ది రమేష్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అమరేందర్ రెడ్డి ఎల్లమ్మ వాగును రెండు చోట్ల క్షేత్రస్థాయిలో సమీక్షించి పరిశీలించారు.చెంబులోని బిల్క్ అలాగే బొదురు గుండ్ల దగ్గర చెక్ డ్యాములను నిర్మించేందుకు అణువుగా ఉందా లేదా అనే అంశాలపై అలాగే టెక్నికల్ గా ఎలా నిర్మించాలి, నిర్మాణానికి కావలసిన ఆర్థికపరమైన విషయాలపై చర్చించారు. భూగర్భ జలాల నిపుణులు రవీందర్ కుమార్ పలు సూచనలను వారికి వివరించారు.చెక్ డ్యాముల నిర్మాణం చేస్తే మాకు మేలు జరుగుతుందని రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మాయమవుతున్న అవుసుల కుంట శిఖం భూమి

### ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు

### ఫిర్యాదులు వస్తేనే అడ్డుకున్న మున్సిపల్ అధికారులు







**తూప్రాన్, మే 2 (నిఘా న్యూస్):** తూప్రాన్ పట్టణంలో గల అవుసుల కుంటకు సంబంధించిన విలువైన శిఖం భూమిలో ఫ్రీడం పార్కు పక్కన అక్రమంగా జరుగుతున్న ఇంటి నిర్మాణం పనులను మున్సిపల్ అధికారులు అడ్డుకోని పనులను ఆపివేయించారు. సదరు స్థలంలో కట్టడాలపై ఫిర్యాదు లు రావడంతో పనులు అపామనీ, ఆస్థలాన్ని రెవెన్యూ, ఇరిగేషన్ అధికా రులతో కలిసి సర్వే చేయించి శిఖం స్థలం అని తేలితే అన్ని అనుమతులను రద్దు చేస్తామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు. 447 సర్వే నంబరుకు సంబంధించిన శిఖం భూమి నివాస గృహాలకు అనుకోని ఉండడం, చాలా విలువ కలిగిన స్థలం కావడంతో కొందరు స్తానిక పెద్దలు ఆ భూమిపై కన్నేశారు. పక్కనున్న ప్రైవేటు స్థలం నంబరును చూపించి శిఖం భూమిపై అమ్మకాలు చేపట్టారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇట్టి భూమిలో కట్టడాలు మొదలుకాగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సర్వే జరిపి శిఖం భూమి కబ్జా జరిగిందని తేలడంతో అధికారులు భూమి చుట్టూ హద్దురాళ్లు పాతి స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు ఈ స్థలంలో ఫ్రీడం పార్కును ఏర్పాటుచేసి పక్కన కొద్ది స్థలాన్ని వదిలేశారు.ఇపుడు వదిలేసిన స్థలంలో ఓ వ్యక్తి బోరు వేసి, అన్ని అనుమతులు ఉన్నాయంటూ ఇంటి నిర్మాణం పనులు మొదలు పెట్టాడు. గతంలో ఇదే వ్యక్తి కట్టడం పనులు చేపడితే అధికారులు పనులను అడ్డుకున్నారు. కొన్నాళ్లపాటు ఆపిన పనులను మళ్ళీ మొదలు పెట్టడంతో మున్సిపల్ అధికారులు పనులు ఆపేశారు. పట్టణంలో విలువైన శిఖం భూమి కబ్జాకు గురవుతుంటే చర్యలు చేపట్టవలసిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. అవుసుల కుంటకు సంబంధించిన శిఖం భూమి రికార్డు ప్రకారం 3.20 ఎకరాల భూమి ఉండాలి. కానీ పెద్ద మనుషుల అండదండలతో కబ్జాదారులు ఆక్రమించుకోవడంతో ప్రభుత్వ భూమి అంతకంతకు తగ్గిపోతుంది. సర్కారు భూమిని కాపాడవలసిన అధికారులు బాధ్యతను విస్మరించి కబ్జాదారులతో కుమ్మక్కయి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనితో అవుసుల కుంట శిఖం భూమి అంతకంతకూ మాయ మవుతోంది. గతంలో ఈ భూమిని సర్వే చేపట్టిన సమయంలో ముఖ్యమైన అధికారులకు, కొందరు పెద్దలకు పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందువల్లనే బహిరంగంగా ప్రభుత్వ స్థలంలో బోర్లు వేసి, యదేచ్చగా ఇంటి నిర్మాణం పనులు జరుగుతుంటే అడ్డుకోవలసిన రెవెన్యూ అధికారులు మెతక వైఖరి అవలబిస్తున్నారు. కట్టడాలు జరుపుతున్న స్థలం ఎవరిదన్న విషయంపై పకడ్బందిగా సర్వే జరిపి కుంట శిఖం భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించాలని స్థానికులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com